ప్రజాశక్తి

గురువారం 2 మే 2024 8 పేజీలు





శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

కార్మికులు సంపద సృష్టిస్తే ...

అదాని, అంబానీలకు పంచిపెడతారా?

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు - నెల్లూరులో భారీ రోడ్ షో

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సంపద సృష్టించి పంచుతానని చెబుతున్నారని, దీనిని ప్రజలకు పంపిణీ చేస్తారా ? అదాని, అంబానీలకు పంచుతారా స్పష్టం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఇండియా బ్లాక్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కె. రాజు, సిపిఎం అభ్యర్థి మూలం రమేష్‌ల విజయాన్ని ఆకాంక్షిస్తూ బుధవారం సాయంత్రం నెల్లూరు నగరంలో భారీ రోడ్ షో నిర్వహించారు. స్థానిక శెట్టిగుంట రోడ్డు నుంచి ప్రారంభమైన రోడ్‌షో పప్పులవీధి, స్టాన్‌హౌస్‌పేట, ఆత్మకూరు బస్టాండ్, సుందరయ్య విగ్రహం, గాందీబొమ్మ, విఆర్‌సి, చిన్నజాబర్, ములుముడి బస్టాండ్ వరకు సాగింది. రోడ్డు పొడవునా ప్రజలు స్వాగతం పలికారు. అంతకు ముందు వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఘనంగా జరుపుకుంటు న్నారన్నారు. ప్రజలు, కార్మికులు కష్టపడి సంపద సృష్టిస్తున్నారన్నారు. దీనిని ప్రభుత్వం అదాని, అంబానీలకు కటబెట్టేలా నిర్ణయాలు చేస్తుందన్నారు. రాష్ట్రాన్ని కబ్జాచేయడానికి వస్తున్న బిజెపికి వైసిపి,టిడిపి తోడ్పాటు అందిస్తుందన్నారు. రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపితో కలిసి ఎలా అభివృద్ధి చేస్తారని చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. ప్రత్యేక హోదా విషయంలో మోసం చేసిందని, విభజన హామీలు అమలు చేయలదేన్నారు. విశాఖ ఉక్కును అమ్మకానికి పెట్టారని, నెల్లూరు ప్రాంతంలో ప్రజలు పోరాడి సాధించుకున్న జెన్కో ధర్మల్ ప్రాజెక్టును ప్రయివేటు పరం చేయడానికి జగన్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు ▶ 2లో



మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు



రోడ్ షోకు హాజరైన కార్మికులు

రాష్ట్రం కోసమే పొత్తు పెట్టుకున్నాం..

-బాబు విజన్ ఉన్న నేత

- యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రయోజనాలు, యువత, ప్రజల కోసమే బిజెపి, జనసేనతో టిడిపి పొత్తు పెట్టుకుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు, యువగళంలో భాగంగా బుధవారం నెల్లూరు నగరంలోని విఆర్‌సి మైదానంలో యువతతో జరిగిన కార్యక్రమంలో యువతలో మాట్లాడారు. కార్యక్రమానికి హాట్ నెట్ సోషల్ మీడియా ఫౌండర్, విశాఖ, హైదరాబాద్‌లో 50కిపైగా స్టావే కంపెనీలు ఏర్పాటుచేసిన ఔత్సాహిక పారిశ్రామికవేత్త, ఫోర్బ్స్ 30లో స్థానం సంపాదించిన మోటివేషన్ స్పీకర్ ఫ్రెడ్రిక్ దేవరంపాటి కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జగన్‌కు తెలిసింది దోచుకోవడం, దాచుకోవడం మాత్రమేనని, తండ్రి అధికారంలో ఉన్నప్పుడు భారతి సిమెంట్, సాక్షి పేపర్ స్థాపించారన్నారు. సిఎం అయ్యాక మద్యం, ఇసుక గ్రావెల్ ద్వారా యథేచ్ఛగా దోచుకున్నారన్నారు. జగన్‌కు సాఫ్ట్‌వేర్ అంటే అర్థం తెలియదని, . ఆయనకు ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అంటే తెలియదని,. దానివల్ల చాలా నష్టపో యవన్నారు. రాష్ట్రంలో యువత ఆలోచిం చాలని, రూ.5వేలు ఇచ్చే వలంటీర్ కావాలా? రూ.50వేలు వచ్చే ఐటి ఉద్యోగం కావాలా? అన్నారు. అనంతపురంలో పాదయాత్ర చేసేటప్పుడు ఒక చెల్లి కలిసిందని, . కియాలో ఉద్యోగం చేస్తూ నెలకు రూ.30వేలు సంపాదిస్తున్నానని చెప్పిందన్నారు. . గతంలో హౌస్ వైఫ్‌ని, ఇప్పుడు ఇల్లు నేనే నడుపుతున్నానని చెప్పిందన్నారు. . ఇప్పుడు ఆమె ఏటా 3.5లక్షల జీతం అందుకుంటోందని ఇది చంద్రబాబునాయుడు విజనరీ అన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చాక యువత అధునాతన ప్రాజెక్టులతో వస్తే ప్రభుత్వరంగంలో వారి టెక్నాలజీ ఉపయోగించుకుంటామన్నారు ▶ 2లో



యువతనుద్ధేశించి మాట్లాడుతున్న నారా లోకేష్

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు ▶ 8లో

సమస్యల వలయంలో కోవూరు నియోజకవర్గం ▶ 7లో

పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా.. ▶ 8లో

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని ఒకటో వార్డు పుట్ట ఏరియా, 22వ వార్డు కోటేశ్వర థియేటర్ వెనుక వైపు, సుల్తాన్ మొహిద్దిన్ నగర్ ప్రాంతాల్లో ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ ఘట్టమనేని హరిబాబు, వార్డు అధ్యక్షులు తూమాటి ప్రసాద్, భాస్కరుని సుధాకర్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ బిజెపి అధ్యక్షులు మన్నేపల్లి వరప్రసాద్, పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ముచ్చు వేణు, ఎస్సీ సెల్ అధ్యక్షులు పులి నాగరాజు, పార్టీ నాయకులు గొబ్బురబోయిన రామరాజు, సయ్యద్ మమ్ముషా, ముక్కు గోపి, రమేష్, మల్లవరపు మాల్యాద్రి, ముచ్చు రామకోటయ్య, పందిళ్ళ సురేష్, ప్రసాద్, కంద్రా మాలకొండయ్య, సంగా పాండురంగారావు, మచ్చా మనోహర్, గుమ్మా శివ, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి గాంధీ, ఉపాధ్యక్షుడు అమలనాధుని మాల్యాద్రి, బిజెపి జిల్లా ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు జగన్నాథం వైకుంఠం ఉన్నారు.



ప్రచారం చేస్తున్న ఇంటూరి సౌజన్య

'బుర్రా' విస్తృత ప్రచారం



ప్రచారం చేస్తున్న బుర్రా మధుసూదన్ యాదవ్

ప్రజాశక్తి- కందుకూరు : కందుకూరు ఆరో సచివాలయం 11వ వార్డులోని గోకరాజు వారి పాలెం, సుబేదార్ స్ట్రీట్, కొత్తపేట ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. చెప్పిన మాట చెప్పినట్టు అమలు చేస్తున్న జగనన్న ఒ సైనికులుగా కందుకూరు నియోజకవర్గం నుంచి తాను, నెల్లూరు పార్లమెంట్ నుంచి విజయసాయి రెడ్డి పోటీలో ఉన్నామని తెలిపారు. 13వ తారీఖున జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ సచివాలయం కన్వీనర్లు దండే రమేషు, దేవి శెట్టి రాజేష్, షేక్ రహీం, ▶ 2లో

ప్రజల్లో చైతన్యం రావాలి..!

రూ.23 వేల కోట్ల మద్యం తాగేస్తున్నారు. - మాజీ ఐఎఎస్ అధికారి డాక్టర్ పి.వి.రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సామాజిక, ఆర్థిక,రాజకీయ, సాంస్కృతిక రంగాలలో మార్పు కోసం ప్రజల్లో చైతన్యం రావాలని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి రమేష్ పిలుపునిచ్చారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులోని టౌన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పై జరిగిన చర్చా గోష్టికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ పి .వి. రమేష్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్య రావాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పుచ్చపల్లి సుందరయ్య లాంటి వారు ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ఒకప్పుటి కలెక్టర్లు ఎస్ఆర్‌శంకరన్, సుజాతారావు, కె. రాజు ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ పథకాలు ఇస్తూ, మరో పక్క ప్రజల నుంచి లాక్కుంటుందన్నారు. ప్రతేడాది రాష్ట్రంలో సుమారు రూ 23 వేల కోట్లు విలువైన మద్యం తాగేస్తు న్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో అపారంగా వనరులున్నా, 974 కిలోమీటర్లు సముద్ర తీరంఉన్నా, అనేక నదులు ప్రవహిస్తున్న రాజకీయ జరిగిన అవినీతితో రాష్ట్ర అభివృద్ధిని సాధించలేక పోయిందన్నారు. . ప్రభుత్వ పెద్దలు 21వ శతాబ్దపు రాజులుగా వ్యవహరిస్తునా రన్నారు. సామాజిక వనరుల అభివృద్ధి కాకుండా ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాదన్నారు. రాష్ట్ర రాబడిలో మూడో వంతు మద్యం అమ్మకాలతో పొందుతున్నామని 2019లో 6000 కోట్ల ఎక్సైంజ్ ఆదాయం ఉంటే నేడు రూ.23 వేల కోట్లకు పెరిగిందన్నారు. ఎన్నికల వ్యయం గణనీయంగా పెరుగుతుందని శాసనసభకు పోటీ చేస్తున్న ప్రధాన అభ్యర్థులు 40 కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నారని, లోక్ సభ అభ్యర్థులు 100 కోట్ల నుంచి 200 కోట్లు ఖర్చు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ధనస్వామ్యంగా మార్చిందన్నారు.



మాట్లాడుతున్న పివి రమేష్

ఘనంగా మేడే వేడుకలు

కందుకూరు : కందుకూరు పట్టణ ఆటో వర్కర్స్ యూనియన్(సిఐటియు)ఆధ్వర్యంలో కోటారెడ్డి ఆస్పుటల్ వద్ద ఉన్న ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు కార్యాలయం నుండి కోవూరు రోడ్డు ఆర్టీసీ డిపోవద్ద ఉన్న ఆటో వర్కర్స్ యూనియన్ ఆటో స్టాండ్ వరకు ర్యాలీ జరిగింది. కోటారెడ్డి హాస్పుటల్ వద్ద ఉన్న ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు జెండాను ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చదలవాడ మల్లికార్జున ఎగరవేశారు. గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద ఉన్న ఆటో వర్కర్స్ సిఐటియు జెండాను యూనియన్ నాయకులు టీ రాము ఎగరవేశారు. కోవూరు రోడ్డు ఆర్టీసీ డిపో వద్ద ఉన్న ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు జెండాను కమిటీ సభ్యులు నరసింహ ఎగరవేశారు కోవూరు రోడ్డు ఆర్టీసీ డిపో వద్ద సభ జరిగింది ఈ సభని ఉద్దేశించి ఆటో వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్‌పి గౌస్ మాట్లాడారు. .

సిపిఎం ఆధ్వర్యంలో : మేడే కార్యక్రమాలు జరిగాయ. సిపిఎం కార్యాలయం మీద ఉన్న సిపిఎం జెండాను ఆ పార్టీ పట్టణ కమిటీ సీనియర్ నాయకులు డి రామ్మూర్తి ఆవిష్కరించారు అంబేద్కర్ బొమ్మ వద్ద ఉన్న సిపిఎం జెండాను సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎస్‌కె మున్వర సుల్తానా ఆవిష్కరించారు

గుడ్లూరు: గుడ్లూరులో సిఐటియు ఆధ్వర్యంలో మేడే నిర్వహించారు. ఎర్ర ప్రగడ ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ఆటో స్టాండ్ దగ్గర ఉన్న జెండాను ఆటో యూనియన్ సీనియర్ నాయకులు రావూరి శ్రీను ఆవిష్కరించారు.

కార్మికులు సంపద సృష్టిస్తే... అదాని, అంబానీలకు పంచిపెడతారా?

మొదటి పేజీ తరువాయి

వీటిని కాపాడుకోడానికి కార్మికులు పోరాటం చేయాలని పిలుపుని చ్చారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, ముస్లిం రిజర్వేషన్ పై చంద్రబాబు నాయుడు మౌనంగా ఉన్నారన్నారు. ముస్లిములను కాపాడే బాధ్యత తనదేనని చెబుతున్నారని, మోడీకి మద్దతు ఇస్తూ వారిని ఎలా కాపాడ ఎతారని ప్రశ్నించారు. జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు మోడీకి లొంగిపోయి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారని, వీరు మైనార్టీలను ఎలా కాపాడుతారన్నారు. ఉత్తర ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ రాష్ట్రాల్లో జరుగుతోన్న ఘర్షణలలో మైనార్టీలకు అండగా ఉన్నది సిపిఎం, కాంగ్రెస్‌పార్టీలేనన్నారు. కేరళలో అనేక కుల, మత పార్టీలున్నా వామపక్ష ప్రభుత్వం మత ఘర్షణలు జరగకుండా చూస్తుందన్నారు. ప్రజా గళం పేరుతో టిడిపి, జనసేన మేనిఫెస్టో విడుదల చేసిందని, ఇది ప్రజాగరళం అన్నారు. వైసిపి. టిడిపి, జనసేన పార్టీలను నమ్మొద్దన్నారు. ఇండియాబ్లాక్ తరపున పోటీచేస్తున్న కాంగ్రెస్, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె. రాజు, సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి, డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, తదితరులు మాట్లాడారు.

రాష్ట్రం కోసమే పొత్తు పెట్టుకున్నాం..

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలా సాగాలన్నారు. . సిఎం ప్రతిసారీ బటన్ నొక్కినా అంటున్నారని,. బటన్ నొక్కేందుకు అప్పులు చేశారన్నారు. . కరెంటు ఛార్జీలు 9సార్లు, ఆర్‌టిసి ఛార్జీలు 3సార్లు, ఇంటిపన్ను, చెత్తపన్ను, క్వార్టర్ బాటిల్ ధరలు పెంచారని గుర్తుచేశారు. బటన్ నొక్కడమే సిఎం బాధ్యత కాదని, ముఖ్యమంత్రికి విజన్ ఉండాలని, . రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నారు. సమాంతరంగా సంక్షేమం కూడా చేయాలన్నారు. అప్పులు చేసి సంక్షేమం చేస్తే శ్రీలంక మాదిరి అవుతుందన్నారు. రూ . 12లక్షల కోట్లు అప్పుచేశారని . ఆ అప్పు కట్టాల్సిన బాధ్యత రాష్ట్రప్రజలదేనన్నారు. . మా మొదటి హామీ 20లక్షల ఉద్యోగాలని, 8లక్షల ఉద్యోగాలతో రాష్ట్ర ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. . సంపద సృష్టి ద్వారా వచ్చే ఆదాయాన్ని నిరుపేదలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ఖర్చుపెడతామన్నారు. చట్టాలను అధికారపార్టీకి చుట్టంగా మార్చారని, 2019కి ముందు నాపై ఒక్క కేసు లేదని, . ఏనాడు పోలీసు స్టేషన్ కు వెళ్లలేదని, ప్రపంచబ్యాంకులో పనిచేశానని, . వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆరేడు సార్లు స్టేషన్ కువెళ్లివచ్చానని, . టిడిపి,జనసేనతో పాటు ప్రజలను కూడా తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టారన్నారు. . అందుకే పాదయాత్రలో దొంగకేసులు ఎత్తివేస్తానని శిలాఫలకం వేశానని, జగన్ ప్రభుత్వంలో ఎపి ప్రజలంతా బాధితులయ్యారన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, కార్మిక, ఉద్యోగ, విద్యార్థి సంఘాలు కూడా బయటకు రాలేని పరిస్థితి. ఫీజురీయింబర్సమెంట్ అడిగితే విద్యార్థులపై కేసులు పెట్టారన్నారు. మూడేళ్లలో నెల్లూరుకు ఎయిర్ పోర్టు తెస్తామన్నారు. నెల్లూరును నారాయణ ఎలా అభివృద్ధి చేశారో చూశామని, రూ.4,500 కోట్లతో అభివృద్ధి చేశారని, . భూగర్భ డ్రెయినేజీ పేదలకు 4వేల ఇళ్లు నిర్మించారన్నారు. 43వేల ఇళ్లకు శంకుస్థాపన చేశారని, . భూగర్భ డ్రెయినేజీ పెండింగ్ పనులు పూర్తిచేయలేని దద్దమ్మ సర్కారు జగన్ ప్రభుత్వం. అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టిడిపికి 10కి 10 టిడిపికి ఇవ్వండని, . అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు.కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు సిటీ అభ్యర్థి పి.నారాయణ, నెల్లూరు రూరల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తోపాటు యువత పెద్దఎత్తున ఈ సభకు హాజరయ్యారు.

ప్రజల్లో చైతన్యం రావాలి..!

మొదటి పేజీ తరువాయి : ఇసుక, మద్యం, మట్టి, మైనింగ్ ల ద్వారా రాజకీయ నేతలు దోపిడీ చేస్తున్నారన్నారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో తలసరి ఆదాయంలో 11వ స్థానంలో, మానవ వనరుల అభివృద్ధిలో 25వ స్థానంలో, అక్షరాస్యతలో 30వ స్థానంలో ఉందన్నారు. , దక్షిణ భారతదేశంలో తలసరి ఆదాయంలో అట్టడుగున ఉందన్నారు. వ్యవసాయ భూమిలో సగం భూమికి మాత్రమే నీటి వసతి లభిస్తుందన్నారు. నీటి పారుదల ప్రాజెక్టులకు బడ్జెట్‌లో అతి తక్కువ కేటాయింపులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్లో విద్యావంతులలో 30శాతం మంది లో నిరుద్యోగత కొనసాగు తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం మధ్య సమతౌల్యత ఉండాలన్నారు. సంపాదన సృష్టించి ఆదాయాలను పెంచి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రూ 14 లక్షల కోట్ల అప్పులతో ఆంధ్రప్రదేశ్ అప్పుల ఊబిలో మునిగిపో యిందన్నారు. కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త కోడూరు రవీంద్ర రెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పి. రవితేజ, జన విజ్ఞాన వేదిక నేత జి.మాల్యాద్రి ప్రసంగించారు. న్యాయవాది ఐ రాజా పాల్గొన్నారు.

'బుర్రా' విస్తృత ప్రచారం

మొదటి పేజీ తరువాయి

కలికివాయు వెంకటస్వామి, సింగరాజు పవన్ కుమార్, షేక్ ముజీబ్ రెహ్మాన్, షేక్ ముజుముద్దీన్, షేక్ హాకీమ్, అబ్బు, నషీర్ సందాని,రిజ్వాన్ వైఎస్‌ఆర్సిపి నాయకులు జాజుల కోటేశ్వరరావు, గణేష్ గంగిరెడ్డి, రేణమాల అయ్యన్న, షేక్ మహబూబ్ బాషా,పిడికిటి శంకర్,పాశం కొండయ్య, షేక్ హమీద్,ఎర్రమాల నాగభూషణం,దాసరి బాలాజీ, గల్లా వెంకటేశ్వర్లు, చనమాల శ్రీధర్,షేక్ కాజా హుస్సేన్, గేరా మనోహర్,చనమాల కోటేశ్వరరావు, షేక్ యాసిన్ తదితరులు ఉన్నారు.

కూటమికి ప్రజా మద్దతు : ఇంటూరి


ప్రజాశక్తి-కందుకూరు :రాబోయే ఎన్నికల కోసం జట్టుగా ఏర్పడి, ప్రజల ముందుకి వచ్చిన కూటమికి ప్రజా మద్దతు ఉందని టిడిపి నాయకులు చెప్పారు .కందుకూరు పట్టణంలో ఇటీవల జనసేన పార్టీలో చేరిన ప్రముఖ వైసిపి నాయకుడు దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో స్థానికులు జనసేన పార్టీలో చేరి తద్వారా కూటమికి మద్దతు ప్రకటిం చారు. పట్టణంలోని బలిజపాలెంలో బుధవారం రాత్రి కూటమి ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. నియోజ కవర్గ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ శాసనస భ్యులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, ఒంగోలు మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాగేశ్వర రావు మాట్లాడుతూ ఇటీవల కందు కూరు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపటంపై నోరు మెదప లేదని విమర్శించారు.శివరాం మాట్లాడుతూ మూడు పార్టీల కలయిక రాష్ట్రంలో ప్రభంజనాన్ని సష్టించ బోతోం దన్నారు. మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ గం జాయి, మద్యం మత్తులో యువత జీవితాలు నాశనం అవుతున్నాయన్నా రు. దీనికి అంతటికి జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనే కారణమ న్నారు. దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో దారం కష్ణ, వెంకట రమణయ్య, మధు, గోకరాజు శ్రీను, హరికష్ణ, నరసింహం, ఏకాంబరం చినమ స్తాన్, మేడా మధు నరసింహారావు, పంది మాల కొండయ్య, ఏకాంబరం శ్రీను, సాయి, శెట్టి కొండయ్య, నరసిం హారావు, కామాక్షి నాయుడు, నారిశెట్టి కష్ణారావు, దామా సాంబయ్య, కోటు వెంకటరమణ త్రిపురం సాంబయ్య మద్దతు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంక టేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు పాలంకి ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, ఉన్నం వీరా స్వామి, జనసేన జిల్లా నాయకులు డేగా దొరస్వామి నాయుడు ఉన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కాంగ్రెస్ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి ప్రజా కలెక్టర్ బిరుదు పొందిన మాజీ కలెక్టర్ కొప్పుల రాజును నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం ఉలవపాడు మండలం, ఉప్పరపాలెం ఎస్సీ, ఎస్టీ కాలనీలు, కరేడులో విస్తత ప్రచారం నిర్వహిం చారు. ప్రచారంలో రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దండాల కష్ణ ,రాష్ట్ర పీసీసీ అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్,యువజన కాంగ్రెస్ నాయ కులు ఎస్.కె రసూల్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సుదర్శన్ గిరీష్,జిల్లా ఐఎన్టీయూసీ నాయకులు సాల్మన్ రాజు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు :ఎన్నికల్లో పసుపు జెండా రెపరెపలాడబోతుందని కందు కూరు నియోజకవర్గ టిడిపి కూటమి ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గుడ్లూరు మండలం చెమిడిదపాడు గ్రామంలో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. అనంతరం గుడ్లూరు, చెమిడిదిపాడు గ్రామాల్లో పలువురు టిడిపిలో చేరారు. ముందుగా చెమిడిదపాడులో నాగేశ్వరరావుకు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన తాటిపర్తి సురేష్, నాగబాబు, శ్రీని వాసులు, రామలింగయ్య, చిన రామలింగయ్య, గద్దె రాంబాబు, తాటిపర్తి సుధాకర్ తదితరులు చేరారు.



గుడ్లూరులో గుడ్లూరు గ్రామంలోని మిట్టపాలెంలో పలువురు టిడిపిలో చేరారు. కందుల కొండయ్య, కందుల పోలయ్య, కందుల అంకమ్మరాజు, నరహరి, శ్రీను ఆధ్వర్యంలో 40కి పైగా కుటుంబాల వారు ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో పార్టీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ కావలి ఏసుదాస్, పార్టీ నాయకులు చిత్తారి మల్లికార్జున, మేకల మాల్యాద్రి, తదితరులు ఉన్నారు.

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో.. గనిగుంట గ్రామం నందు నెల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో దామచర్ల శ్రీనివాసులు, కొండమూరి ప్రభాకర్, దేవరకొండ అంజయ్య, దామచర్ల వెంకటేశ్వర్లు గొర్రెపాటి సుబ్బారావు, కొండమూరి సురేష్ కుటుంబాల వారు వైసిపి పార్టీని వీడి కందుకూరు నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, నియోజ కవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పి మ హేష్ పాల్గొన్నారు.

కందుకూరు మండలం అనంతసాగరంలోని ఎస్సీ కాలనీ నుండి 10 కుటుంబాల వారు బుధవారం వైసిపిని వీడి కందుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నట్లు గ్రామ పార్టీ అధ్యక్షులు బైరపనేని రమణయ్య తెలిపారు. పార్టీలో చేరిన వారిలో అక్కిలగుంట మాల్యాద్రి , అక్కిలగుంట నరసింహం , అక్కిలగుంట మాధవ అక్కిలగుంట లత పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తదితరులు ఉన్నారు.

అవమానాలు భరించలేక..

వైసిపిలో తమకు అవమానాలు ఎదురవుతున్న కారణంగాటిడిపిలో చేరుతున్నట్లు వైసిపి నాయకులు చెప్పారు. కందుకూరు కొల్లూరు కొండయ్య(గాస్) ఇంటి వద్ద బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలోకొండయ్య మాట్లాడారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
గురువారం 2 మే 2024

పలుచోట్ల మేడే సంబరాలు



ప్రజాశక్తి-నెల్లూరు జిల్లాలోని పలుచోట్ల మేడే సంబరాలు జరుపుకున్నారు. నెల్లూరు రూరల్ మండలంలోని పలు గ్రామాలలో జెండా ఆవిష్కరణ చేసి నిర్వహిం చారు. పొట్టే పాలెం, దేవరపాలెం, ములుమూడి, సౌత్ మోపూరు, కొత్త వెల్లంటి, పాత వెల్లంటి, దొంతాలి, మాదరాజ గూడూరు గ్రామాలలో జెండా ఆవిష్కరణలుచేసి పుచ్చలపల్లి సుందరయ్యకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, గ్గోలు భాస్కరావ్, మావిళ్ల మనోజ్, గాజుల శివకుమార్, గడ్డం కోటేశ్వరరావు, అట్లా అనిల్, ఎస్కె అమీర్ బాషా, బాలు, ఆదిశేషయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, అచ్చి అనంతయ్య, పూడిపర్తి జనార్ధన్, గంగాల వెంకటరమణయ్య, పాదర్తి మస్తాన్, శ్రీపతి వెంకయ్య, శ్రీపతి నరసయ్య, మబ్బు పుల్లయ్య, పెంచలయ్య పాల్గొన్నారు.

పొదలకూరులో



సిఐటియు పట్టణ కార్యదర్శి బి.మనోహర్ జండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా నాయకులు కె.పెంచల నరసయ్య పాల్గొని మాట్లాడారు. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు లక్ష్మి, లత, హమాలీ వర్కర్స్, యూనియన్ నాయకులు వెంకటేశ్వర్లు, మురళి, అంకయ్య, తిరుపాలు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలో మే డే దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య మాట్లాడారు. మండలంలోని నరుకూరు, పేడూరు, ఇస్కపాలెం, మల్లిఖార్జునపురం, సాలెపేట, ఈదూరు, పొట్లపూడి, వరకవిపూడి, తోటపల్లిగూడూరు తదితర గ్రామాల్లో మే డే వేడుకలు వైభవంగా జరిగాయి. కాల్తిరెడ్డి రమణమ్మ, బండి శౌరి, పచ్చా మధు, ఈపూరు లక్ష్మయ్య, ఎం. రాజా, ఎన్. మస్తానయ్య, ఈదూరు వెంకటయ్య, కొండయ్య, జనార్దన్, యు.శంకరయ్య, నాసిన పరశురామ్ తదితరులు పాల్గొన్నారు. నరుకూరులో మేడే సంబరాలు జరిగాయి. జిల్లా ఆటోకార్మిక సంఘం అధ్యక్షులు మారుబోయిన రాజా అధ్యక్షతన జరిగింది. తిప్పిరెడ్డి ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వేగూరు శంకరయ్య వెలిచెర్ల రామచంద్రయ్య, మస్తానమ్మ, వేగూరు వెంకయ్య, అన్నాబత్తిని సీనయ్య, రమణయ్య, కుడమల మధు, పరశురామయ్య, గోపి, అన్నం పుట్టయ్య, వెంకట శేషయ్య, సీనమ్మ, రేవతి, సుభాషిణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కోవూరు : సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మే డే జెండాలను ఆవిష్కరిం చారు. బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం కార్యాలయంలో పార్టీ జెండాను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు ష్కరించారు. కొడవలూరు నార్త్ రాజుపాలెంలో సిపిఎం నాయకులు బట్టేపాటి శామ్యూల్, గోనె దయాకర్ ఆవిష్కరించారు. కోవూరు లో సిపిఎం నాయకులు ఖాదర్ బాషా, సుబ్బారావులు జెండావిష్కరించారు. గండవరపు శేషయ్య, ఎస్కె బాబు, హరి, తదితరులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మే డే కార్మిక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు ఏనుగు రమణారెడ్డి, సిఐటియు కార్యదర్శి మట్టి హరి నారాయణ, సిఐటియు కార్మికులు మురళీధర్ రెడ్డి, శివ, మనోజ్ కుమార్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-వెంకటాచలం : మండలంలోని అనికేపల్లి, తిక్కరవపాడు, సర్వేపల్లి, నిడుగుంటపాలెం గ్రామాల్లో సిపిఐ, సిపిఎం నాయకులు ఎర్రజెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఒడూరు వెంకట కృష్ణయ్య, సిఐటియు మండల కార్యదర్శి గుండాల ఇరగాలయ్య, పొట్టే పాలెం సుధాకర్, సుబ్బరామయ్య, వెంకయ్య తదితరులున్నారు.



ప్రజాశక్తి-విడవలూరు : స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులతో కలిసి పార్టీ జెండా ఎగరవేసి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తుళ్లూరు గోపాల్ మాట్లాడారు.కార్యక్రమంలో మండలంలోని సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మనుబోలు : కార్మికుల హక్కులను ప్రభుత్వాలు హరిస్తూ చట్టాలు చేయటం దారుణమని ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు అల్లూరు రమేష్ అన్నారు. మనుబోలు లో బుధవారం మేడేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరు రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో బిసి భాస్కర్, పాలెపు శివయ్య, ఖాదర్ బాషా, కొండా రమేష్, గూడూరు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, చెంచు రామయ్య పాల్గొన్నారు.



ప్రజాశక్తి-మర్రిపాడు : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహమతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జాన్సన్, అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు లక్ష్మి, ఆవాజ్ మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం సిపిఎం కార్యాలయంలో బుధవారం మే డే ఉత్సవాలను సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు దమ్ము శంకరయ్య, మండల వ్యవసాయ కార్మికులు దమ్ము భాస్కర్, ఎస్ రామయ్య, సిఐటియు సభ్యులు బాబుల్లా, తుమ్మల సీనయ్య, యానాదయ్య, కోటయ్య, డబ్బీరు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి-కావలి రూరల్ : ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను సిఐటియు నాయకులు పి.తిరుపాలు ఆవిష్కరించారు. అనంతరం ఆర్టీసీ డిపో నుండి రైల్వే రోడ్డు, బిపిహెచ్ సెంటర్, కోర్టు సెంటర్ మీదుగా, ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు వి.మల్లికార్జున రావు, ఎస్.వెంకయ్య, వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, బి కిష్టయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక సీనయ్య, బి మహేష్, ఒంగోలు రమేష్, వర్రు జేమ్స్ కె బాబు, ఎస్.కె.షాన్‌వాజ్, క్రాంతికుమార్, మహిళ కార్మికులు పరుసు చిన్నమ్మ, లేటి రాజ్యలక్ష్మి, పల్లిపాటి అనిత, అప్పటి జ్యోతి, శెట్టిపల్లి ధనమ్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-అల్లూరు : స్థానిక బసవారెడ్డి శంకరయ్య స్మారక భవనంలో వివిధ పార్టీలు సంఘాల ఆధ్వర్యంలో పట్టణ కన్వీనర్ షేక్.రఫీ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ పాటి భాస్కర్, విజయలక్ష్మి, నేతాని రమణయ్య, చింతల వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పోరాడితే పోయేదేమీ లేదంటూ బానిసత్వం, వెట్టిచాకిరీకు వ్యతిరేకంగా శ్రమ దోపిడీని ఎదిరిస్తూ కార్మికలోకం సాధించుకున్న దినం మే డే అని సిపిఎం పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్‌రాజు పేర్కొన్నారు. మే డే సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం సీనియర్ నాయకులు ఎం.నాగేంద్ర, పాగాల శ్రీహరి, గద్దర్ బాబు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-జలదంకి : అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా జలదంకి సూరే చెంచురెడ్డి భవనం పైన జలదంకి బస్టాండ్ సెంటర్లో అరుణ పతాకాలను వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం సిఐటియు కార్మికులు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యకాసం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి, రైతు సంఘం నాయకులు రావి మాల్యాద్రి, గడ్డం మల్యాద్రి, మండల కార్యదర్శి ఎం ఆంథోనీ బాబు, బత్తల నరసింహ, రాధాకృష్ణయ్య పాల్గొన్నారు. జమ్మలపాలెం, బ్రాహ్మణక్రాకలలోనూ మేడే వేడుకలను నిర్వహించారు. **సిపిఐ ఆధ్వర్యంలో..** జలదంకి కేంద్రమైన గట్టుపల్లి రోడ్డు సెంటర్‌లో సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు ఎర్ర జెండాను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో ఆరిమూరు సుబ్రమణ్యం, జలదంకి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయం, పుచ్చలపల్లి సుందరయ్య భవనం, బస్టాండ్ సెంటర్‌లో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. బుధవారం మే డే సందర్భంగా స్థానిక ఆర్‌టిసి డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయం ఆవరణంలో, స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సీతారాంపురం మండల కార్యదర్శి కోడె రమణయ్య బస్టాండ్ సెంటర్‌లో ఉదయగిరి పట్టణ సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా ఎర్రజెండాలు ఎగరవేశారు. ఎంపిటిసి కాకు విజయ, సిపిఎం నాయకులు ఫరీదీన్, మహిళ నాయకురాలు కామాక్షమ్మ ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు రవి వెంకటేశ్వర్లు, సుదర్శన్, పందిళ్ళ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-అనంతసాగరం : స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మే డే సందర్భంగా బుధవారం సిపిఎం జెండాను సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉప్పలపాడు మస్తాన్ ఎగుర వేశారు. సిఐటియు జెండాను గాడి సుధాకర్ ఎగుర వేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జెండాను సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి మీరా మొహిద్దీన్, రహంతుల్లా ఎగుర వేశారు. విద్యుత్ ఆఫీసు వద్ద విద్యుత్ కార్మికులు సిఐటియు జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ అన్వర్‌బాషా మాట్లాడారు. మండల కమిటీ సభ్యులు వేము పెంచలయ్య, డాక్టర్ సుబ్బరాయుడు, పార్టీ సభ్యులు సంధాని, మహబూబ్ బాషా(దాదా), నగులూరు వెంకటేష్, అంజయ్య పాల్గొన్నారు.

కోవూరులోని పెద్ద పడుగుపాడు రైల్వే గూడ్ షెడ్‌లో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జెండా ఎగుర వేసి సుందరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు మూలం ప్రసాద్, గూడ్స్ షెడ్ కార్మికులు పాల్గొన్నారు.





ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎం.మోహన్‌రావు, జయరామరెడ్డి, భోగేశ్వరరావు, నరసింహారెడ్డి, కె కోటేశ్వరరావు, మాధవరావు, మహేష్, కరుణనిధి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మైపాడు ఆటోసెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎం.రాజా, మైపాటి కోటేశ్వరరావు, చాన్‌బాషా, రామిరెడ్డి, వెన్ను వేణు, దయాసాగర్, ప్రసాద్‌లున్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

- ప్రచారంలో డాక్టర్ సింధూర

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ



సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు వరం లాంటిదని దీంతో రాష్ట్ర ప్రజల హృదయాలను నారా చంద్రబాబు నాయుడు గెలిచేశారని...ఇప్పుడు విడుదల చేసిన టీడీపీ మేనిఫెస్టోతో టిడిపి విజయ దుందుభి మోగించి సిఎం అవ్వడం ఖాయమని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర ధీమా వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 44వ డివిజన్‌లో బార్కాస్ సెంటర్ పరిసర ప్రాంతాల్లో బుధవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్లోని ప్రతి ఇంటింటికెళ్లి... టిడిపి మేనిఫెస్టోను ప్రజలకి వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... ఎంఎల్‌ఎగా నారాయణను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంఎలఎగా నారాయణను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

22,28,32వ వార్డ్ ఇన్‌ఛార్జులు నాయబ్ రసూల్, అతని సతీమణి షేక్. షమీనా, నున్నా మురళీ, 32వ వార్డులో వల్లెపు కిషోర్‌లు బుధవారం కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. కృష్ణా రెడ్డి వారికి కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నున్నా మురళి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో నచ్చి, ప్రజలకు మేలు జరుగుతుందని భావించి టిడిపిలో చేరామన్నారు.

టిడిపిలోకి దర్గా కమిటీ చైర్మన్ చేరిక

స్థానిక 19వ వార్డు లోని దర్గా కమిటీ చైర్మన్ షేక్ నయీమ్, బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. 19వ వార్డు ఎన్నికల కార్యాలయంలో డాక్టర్ ఏగూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

వైసిపి బైక్ ర్యాలీ

ప్రజాశక్తి-ఉదయగిరి


బైక్‌ర్యాలీలో పాల్గొన్న వైసిపి నాయకులు

పట్టణంలోని మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల నుంచి ఎబిఎన్ కాంపౌండ్ వరకూ మేకపాటి అభినవ్‌రెడ్డి సారథ్యంలో బుధవారం 1000మంది బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బస్టాండ్ సెంటర్లో యువ నాయకులు అభినవ్ రెడ్డి ప్రజలకు అందరికీ అభివాదం చేస్తూ బాణసంచాలతో కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం వైసిపి అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ సిఎం ఓబుల్ రెడ్డి, ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి, మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కల్లూరి రమణారెడ్డి, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, సర్పంచులు కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, గౌస్ మొహిద్దీన్, ఎంపిటిసిలు సయ్యద్ సుభాని, గొల్లపల్లి తిరుపతి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ ఎస్థాని, మాజీ సర్పంచ్ మూల సుబ్బారెడ్డి, అక్కుల్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ కల్లూరి కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్, నాయకులు వెంగల రెడ్డి పాల్గొన్నారు.



చలివేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి-జలదంకి : జలదంకి పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన యువ నాయకులు పిచ్చపాటి పవన్ కళ్యాణ్, జిర్ర మాల్యాద్రి సొంత నిధులతో 9వ మైలు హైవే పక్కన ప్రయాణికుల సౌకర్యార్థం మజ్జిగ మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని బుధవారం ఉదయగిరి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ వేసవి తాపానికి చలివేంద్రాలు దాహార్తిని తీర్చుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రజాసేవ చేసేందుకు ఎవరూ ముందుకు వచ్చిన వారికి పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆత్మకూరు'లో ఎవరిని ఆదరిస్తారో..

- టిడిపి, వైసిపి పోటాపోటీ ప్రచారం - ఇండియా బ్లాక్ పార్టీల సహకారంతో కాంగ్రెస్ జోరు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆత్మకూరు నియోజకవర్గంలో ఏ పార్టీ అజెండాను ఆదరిస్తారో అని సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఒక పక్క సిట్టింగ్ వైసిపి ఎంఎల్‌ఎ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు పరిచామని, ఈసారీ తమనే ఆదరించాలని, వైసిపి ప్రభుత్వం చేసిన, చేయబోయే అభివృద్ధి, సంక్షేమం గురించి అవగాహన కల్పిస్తూ గెలుపు ధీమాతో ఉన్నారు. మరోపక్క వైసిపి వైఫల్యాలు, టిడిపి సూపర్‌సిక్స్ పథకాలు, అలాగే గతంలో ఆనం మంత్రిగా పదవీకాలంలో చేసిన ఆత్మకూరులో చేసిన అభివృద్ధిని చూసి గెలిపిస్తారని అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. ఇంకో పక్క ఇండియా బ్లాక్‌లోని పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి స్థానికుడిగా, సమస్యలు తెలిసినవాడిగా, గెలుపే ధ్యేయంగా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. మిగిలినవారు పోటీలో ఉన్న అంత ప్రభావం చూపకపోవచ్చు. ఈ విధమైన ప్రధాన పార్టీల నాయకుల మధ్య నెలకొన్న తీవ్ర పోటీలో ఏ పార్టీ అజెండాను నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారో అని ఎదురుచూస్తున్నారు.

నెల్లూరు జిల్లాలో 1952లో ఆత్మకూరు నియోజకవర్గం ఏర్పడి పురుడు పోసుకుంది. నియోజకవర్గంలో ఇప్పటివరకు ఉప ఎన్నికలతో సహా 16సార్లు ఎన్నికలు జరిగాయి. 7సార్లు కాంగ్రెస్, 3సార్లు టిడిపి, ఇండిపెండెంట్లుగా 4 సార్లు, 2 సార్లు వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. అయితే రాష్ట్రంలో ఎన్నికల నగరా మోగడంతో సాధారణ ఎన్నికలు 2024లో భాగంగా 115- ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించి 18వ తేదీ నుండి 25వ తేదీ వరకు 15 మంది అభ్యర్థులు 27 సెట్లు నామినేషన్ దాఖలు చేయగా స్క్రూట్నీలో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ తిరస్కరణకు గురయ్యాయి. 29వ తేదీ ఏ ఒక్క అభ్యర్థి కూడా నామినేషన్ విత్ డ్రా చేసుకోలేదు. చివరికి ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల బరిలో 13మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అయితే ఆత్మకూరులో మాత్రం వైసిపి - టిడిపిల మధ్య గట్టి పోటీ నెలకొంది.

మేకపాటి విక్రమ్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు

మేకపాటి కుటుంబం ముందు నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సన్నిహితంగా ఉండేవారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మేకపాటి కుటుంబం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ప్రయాణం కొనసాగిస్తున్నారు. 2014లో తొలిసారి మేకపాటి గౌతమ్ రెడ్డి పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. 2019లో కూడా మేకపాటి గౌతంరెడ్డి పోటీ చేసి గెలుపొంది, మంత్రి పదవి వరించారు. ఆయన నియోజకవర్గంలో అభివృద్ధి పథంలో నడిపించాలనే ప్రయత్నంలో ఉండగా ఆయన 2019లో హఠాన్మరణానికి గురయ్యారు. మేకపాటి కుటుంబం రాజకీయాలలో ఆసక్తి లేకపోయినా విక్రమ్‌రెడ్డిని ఉపఎన్నికల్లో బరిలోకి దించారు. అప్పుడు ఆయన అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. అప్పటి నుండి ఆయన నియోజకవర్గంలో ఉంటూ నిత్యం ప్రజాసేవ కోసం పనిచేస్తూ ప్రజలలో మంచిపేరు సంపాదించుకున్నారు. చిరునవ్వుతో ప్రజలను పలకరిస్తూ ఆయన కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి వాటి ద్వారా గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే సమస్యలు చూపే విధంగా చొరవ చూపారు. ముఖ్యమంత్రిని స్ఫూర్తిగా తీసుకొని ఆత్మకూరు ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి వినూత్నంగా ఆలోచిస్తున్నారు. పల్లెల్లో సమస్యలు చెట్టు పెట్టారు. విలేజ్ మేనిఫెస్టో తీసుకుని వచ్చారు. మేనిఫెస్టో ద్వారా గ్రామల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఎన్నికల దగ్గర పడడంతో నియోజకవర్గంలోని 6 మండలాల నాయకులతో ప్రజలతో సమావేశాలు పెడుతూ ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు. జగనన్న ప్రభుత్వంలో మంచి జరిగిందా.. లేదా.. అది చూడండి. రాబోయే ఎన్నికలలో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయన ప్రజలను అభ్యర్థిస్తున్నారు. మేకపాటి కుటుంబం ఆత్మకూరులో మున్సిపల్ బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. అదేవిధంగా సోమశిల జలాశయం వద్ద టెంపుల్‌కు కొంత నిధులు. అలాగే పలు ప్రాంతాలలో టెంపుల్స్‌కు సంబంధించిన నిధులు ఇచ్చారు. ఏదేమైనా ఆత్మకూరు నియోజకవర్గంలో ఇద్దరు రెడ్ల మధ్య గట్టి పోటీ ఉంటుందని ప్రజలనుకుంటున్నారు.


వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి


టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి


కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి

ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి అభ్యర్థి

జిల్లాలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఆనం కుటుంబం వారి కుటుంబం నుండి నాలుగోతరం వారు కూడా రాజకీయాలలో ప్రవేశించి ఉన్నారు. దీర్ఘకాలం రాజకీయ ప్రయాణంలో ఆనం కుటుంబం ఎన్నో ఎత్తు పల్లాలను చూసింది. పదవులు అనుభవించారు. రాజకీయ శూన్యతనూ చెవి చూశారు. వర్గ రాజకీయాలలో ఎత్తులకు పైఎత్తులు వేశారు. రాజకీయ పోరాటాలపై చేయి సాధించిన ఘటనలు ఉన్నాయి. ఆనం కుటుంబం 2014 ఎన్నికల వరకు సాధించిన ఎన్నికల ప్రయాణం ఒక ఎత్తు అయితే 2014 నుండి ప్రయాణం మరోఎత్తు నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశారనే పేరైతే ఉంది. అదేవిధంగా 2014 కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోవడం జరిగింది. ఓడిపోయిన సానుభూతి కూడా ప్రజల్లో ఉంది. అదేవిధంగా 2009లో ఆత్మకూరు అభివృద్ధి చేశాడనే ప్రజల్లో మంచిపేరు సంపాదించుకున్నారు. ఆనం గెలిస్తే ఆత్మకూరును మరింత అభివృద్ధి చేస్తారని ప్రజల్లో నమ్మకం ఉంది. ఆయనకు ఈ రెండు ప్లస్ పాయింట్లుగా ఉంది. ఫస్ట్ నుంచి కూడా ఆత్మకూరులో ఆయనకంటూ ఒక వర్గం ఉంది. అక్కడే కాకుండా జిల్లాలో క్యాడర్ అయితే ఉంది. అంతేకాకుండా అంతసాగరం మండలంలో బంధుత్వం కూడా ఉంది. గతంలో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం సంజీవరెడ్డి 1962- 1967లో ఎంఎల్‌ఎగా గెలుపొందారు. అలాగే 1983- 1985 వరకు ఆనం వెంకట రెడ్డి శాసనసభ్యులుగా ప్రతినిధి వహించారు. ఇన్ని సంబంధాలు ఉన్నా ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికలలో గెలుపు కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

చేవూరు శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థి

కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి స్థానికుడు, నియోజకవర్గంలో ప్రజల సమస్యలు తెలిసినవాడు. ప్రజలకు అందుబాటులో వ్యక్తి. విద్యార్థి దశ నుండి ఎన్ఎస్‌యుఐ లీడర్‌గా, యూత్ కాంగ్రెస్ లీడర్‌గా తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టారు. దాదాపు 40యేళ్ల నుండి కాంగ్రెస్ పార్టీనే తన కుటుబంగా భావించి అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తున్నారు. గతంలో కాంగ్రెష్ చేసిన అభివృద్ధి కలిసొచ్చే అవకాశం ఉంటుందని భావన.అధికార, ప్రతిపక్షాలకు తీసిపోకుండా కాంగ్రెస్ తరపున గట్టి పోటీ ఉంటుందని అంచనా.

ఇండియా బ్లాక్ అభ్యర్థుల గెలుపునకు సిపిఎం ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-కావలి రూరల్


ఇండియా బ్లాక్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో జండా చెట్టు సెంటర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కేంద్రంలో వామపక్ష పార్టీలు, కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీ, సమాజ్‌వాది పార్టీ, ఇంకా మరికొన్ని పార్టీలు కలిసి ఇండియా బ్లాక్‌గా ఏర్పడినట్లు తెలిపారు. ఈ కూటమి తరపున ఈ ఎన్నికలలో ఇండియా బ్లాక్ అభ్యర్థులు నెల్లూరు నగరం నుండి సిపిఎం తరపున మూలం రమేష్, కావలి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరు కళ్యాణ్, పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా కొప్పుల రాజు, ఇంకా మరి కొంతమంది పోటీ చేసి ఉన్నారని వీరిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ప్రతిపేద కుటుంబానికి రూ.15 లక్షలు, ఇంకా అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా ఉన్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నాడని దుయ్యబట్టారు. అలాగే కార్మిక చట్టాలను మార్పుచేస్తూ, ప్రజా ఉద్యమాలను దెబ్బతీస్తూ, ప్రశ్నించిన వారిని జైళ్లపాలు చేస్తూ, కేంద్రంలో నిరంకుశ పరిపాలన సాగిస్తున్నారని మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నాడన్నారు. మన రాష్ట్రంలో ఉన్న ప్రధాన అధికార, ప్రతిపక్ష పార్టీలు కేంద్రం నుంచి సాధించిందేమీ లేకపోగా, పొద్దున లేచిన దగ్గర నుండి ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని తెలిపారు. పార్లమెంటులో మాత్రం బిజెపి విధానాలకు నువ్వు ముందా.. నేను ముందా.. అని చేతులెత్తుతు నరేంద్రమోడీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నాయని విమర్శించారు. ఎన్‌డిఎ కూటమి, అధికార పార్టీ తరపున పోటీ చేస్తున్న ఈ పార్టీలను ఓడించాలని ఇండియా బ్లాక్ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కరవధి భాస్కర్, సిపిఎం నాయకులు వై కృష్ణమోహన్, బి కిష్టయ్య, ఎస్‌కె మస్తాన్, పి.శ్రీనివాసులు, పి.తిరుపాలు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

"సర్వే"పల్లిలో పెరిగిన ఓట్లు..

ఎవరికి లాభం..ఎవరికి నష్టం..?

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదేళ్ల కాలంలో వేల సంఖ్యలో ఓట్లు పెరిగాయి. పెరిగిన ఈ ఓట్లు ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగానా.. ప్రతికూలంగానా.. ఏ విధంగా మారబోతున్నా యన్న చర్చ ప్రస్తుతం జోరుగా సాగుతోంది. 2019 ఎన్నికల సమయంలో ఈ నియోజకవర్గం (తో టపల్లిగూడూరు, ముత్తుకూరు, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరులో మొత్తంగా సుమారు 2.19 లక్షల ఓట్లు ఉన్నాయి. ఈ ఐదేళ్ల కాలంలో మరో 13వేల ఓట్ల వరకు పెరిగాయి. ప్రస్తుతం సర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓట్ల సంఖ్య 2.32 లక్షలకు చేరుకొంది. అదనంగా పెరిగిన 13 వేల ఓట్లు వైసీపీ ఖాతాలో చేరుతాయా.. లేదా.. టిడిపి లాభపడనుందా.. లేదా.. ఈ రెండు పార్టీలు పంచుకోనున్నాయా.. అనే అంశాలపై చర్చలు జోరుగా సాగుతున్నాయి. 2019 ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న మొత్తం 2.19 లక్షల ఓట్లకు గానూ 97,272 ఓట్లు కాకాణి గోవర్ధన్ రెడ్డి (వైసిపి) (51.37 శాతం), 83,299 ఓట్లు సో మిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (టిడిపి) (43.98 శాతం) వంతున మొత్తం 1,89,392 ఓట్లు (88.41 శాతం) పో లయ్యాయి. ఈ మేరకు సోమిరెడ్డిపై కాకాణి 13,973 ఓ ట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక్కడ యాధృచికంగా చోటుచేసుకొన్న సంఘటన ఏమిటంటే 2019 ఎన్నికల్లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పై ఎన్ని ఓట్ల మెజారిటీతో కాకాణి గోవర్ధన్ రెడ్డి గెలుపొందారో దాదాపుగా అన్ని ఓట్లే (13వేలు) 2024 ఎన్నికల సమయానికి అదనంగా పెరగడం. ఇక ఈ సంవత్సరం జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఓట్ల చేర్పులు, తొలగింపులను గమనిస్తే సర్వేపల్లి నియోజ కవర్గం -199కు సంబంధించి 22-01 -2024 వరకు మొత్తం ఓటర్ల సంఖ్య 2,29,166గా ఉంది. 23-01- 2024 తేదీ నుండి 26-04-2024 వరకు అదనంగా చేరిన ఓట్ల సంఖ్య 3,784. 23-01- 2024 తేదీ నుండి 26-04-2024 వరకు తొలగించిన ఓట్ల సంఖ్య 889 ఓటర్లు. ఈ మేరకు 23-01-2024 నుంచి 26-04-2024 నాటికి పెరిగిన ఓట్ల సంఖ్య 2,895. ఈ వంతున స ర్వేపల్లి నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,32,0 11. గత ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ లాభపడగా, ఈ సారి తమకే లా భమని తెలుగుదేశం అంచనాలు వేస్తోంది. ఏదేమైనా సర్వేపల్లి నియోజకవర్గంలో పెరిగిన ఓట్లు టిడిపి ఖాతాలో జమ అవుతాయా.. వైసిపి లాభపడనుందా.. అనేది 13న ఓటర్లు నిర్ణయించనున్నారు.



సర్వేపల్లి నియోజకవర్గం

తనిఖీల్లో రూ.లక్ష సీజ్

ప్రజాశక్తి-సంగం

సంగం చెక్‌పోస్ట్ పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు నగదు సీజ్ చేశారు. అల్లూరు నుండి గొల్లకందుకూరు వెళ్తున్న వెహికల్‌ను పోలీస్‌లు తనిఖీ చేయగా ఎటువంటి సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న లక్ష రూపాయల నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజలు రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదన్నారు. నగదు తరలిస్తే సరైన పత్రాలు చూపించాలన్నారు.

2వ ర్యాండమైజేషన్‌పై సమీక్ష


ప్రజాశక్తి-ఉదయగిరి



ఉదయగిరి అసెంబ్లీ 123 ఎన్నికల అభ్యర్థులతో ఎన్నికల అబ్జర్వర్ ఐఎఎస్ అధికారి రామ్‌కుమార్ గౌతమ్ 2వ ర్యాండమైజేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులతో ఆయన సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ బూత్‌లకు ఈ ర్యాండమైజేషన్ ద్వారా ఈవిఎంల నెంబర్లను సీరియల్‌లో ఇచ్చేందుకు ఈ రెండవ ర్యాండమైజేషన్ ద్వారా ఆ పోలింగ్ బూత్‌లకు అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా పోటీలో ఉన్న అభ్యర్థులు సమక్షంలో ఈ ఎంపిక జరిగిందన్నారు. ముందుగా ఎన్నికలకు సిద్ధంగా ఉన్న పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమకుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను టిడిపి రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ కలిశారు. బుధవారం నెల్లూరుకు వచ్చిన సందర్భంగా ఆయనకు కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు నిలిచేందుకు కృషి చేయాలని తెలిపినట్లు చెంచలబాబు యాదవ్ తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎంతగానో సహాయ పడతాయని చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎంజిఆర్ బస్టాండ్ వద్ద సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మంచినీరు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ ఫజలుల్లా, ఆర్‌టిసి డిపో మేనేజర్ కరిమున్నీసా మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఈ చలివేంద్రాన్ని ప్రారంభించడం అనేది చాలా సంతోషకరమన్నారు. సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ వారు మంచి కార్యక్రమాన్ని నిర్వహించారు. కంచి పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైనా ఏ సమస్య ఉన్న మా టెస్టు దష్టికి తీసుకురావాలని పట్టణంలో సమస్యలను పరిష్కరించేందుకు తమ ట్రస్ట్ సభ్యులు ముందుంటారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేంద్రంగా 'కావలి'

ప్రజాశక్తి-కావలి : పదేళ్లుగా ఎంఎల్‌ఎగా ఉన్న రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సాధించినదేమీ లేదని, సంపాదనే ధ్యేయంగా అభివృద్ధిని మరిచాడని ఎన్‌డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) తెలిపారు. బుధవారం పట్టణంలోని 29, 31వార్డులలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలసి ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రజలు కావ్య క్రిష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌ఎ, ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమించడం, గ్రావెల్‌ను అక్రమంగా తరలించడం, దందాలు, కబ్జాలు తప్ప గత ఐదేళ్లలో ఎంఎల్‌ఎ ప్రజలకు చేసిందేమీలేదన్నారు. ఎంఎల్‌ఎగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీపట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్రకార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



మాట్లాడుతున్న నాయకులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధితో పాటు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య పడుతుందని తానికొండ దామోదర్ రావు పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ తానికొండ దామోదర్ రావు నాయకత్వంలో సుమారు 60 మందితో పట్టణంలోని జెఆర్‌పేట ప్రాంతంలో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగించారు. ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు, ఎంఎల్‌ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు, తెలంగాణ పిసిసి మెంబర్ డాక్టర్ సిహెచ్. చిరంజీవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేము అశోక్, యుగంధర్, విజయ కుమార్, బాలయ్య, అడ్వకేట్ షేక్ రంతున్నీసా బేగం, ఖలీల్ భాషా, షబ్బీర్, కళాకారులు లీలమ్మ బృందం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నెల్లూరు ఇండియా బ్లాక్ బలపరిచిన నెల్లూరు పార్లమెంట్ సభ్యుడుగా పోటీ చేస్తున్న కొప్పుల రాజు పేర్కొన్నారు. బుధవారం కప్పరాల తిప్ప నుండి బోగోలు బజార్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్లపల్లి సురేష్ బాబు, బోగోలు మండల కన్వీనర్ కంచి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా నాయకులు లాలం వెంకటేశ్వర్లు, బాబు, ఎల్.సంజయ్ పాల్గొన్నారు.

'కాకర్ల' ఆధ్వర్యంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి వరికుంటపాడు



పార్టీలో చేరిన నాయకులతో కాకర్ల

మండలంలోని మహ్మదాపురం పంచాయతీ గొల్లపల్లి ఎస్‌టి కాలనీకి చెందిన 15 కుటుంబాలు ఆవుల మధుసూదన్ రావు, మండలం మాజీ కన్వీనర్ చంద్ర వెంకయ్య ఆధ్వర్యంలో వైసిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వింజమూరు కాకర్ల క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎంఎల్‌ఎ అభ్యర్థి సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపునకు తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు కాకి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు ఓబులాపురం దేవా, ప్రసన్నకుమార్, ఎఎంసి మాజీ డైరెక్టర్ లోకసాని రవికుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంట గ్రామంలో ఏటుకూరి వెంకటేశ్వర్లు, వేణు ఆధ్వర్యంలో వైసిపి నుండి ఐదు కుటుంబాలు ఆ పార్టీని వీడి బుధవారం టిడిపిలో చేరారు. వారికి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.

పలుచోట్ల వైసిపి ఎన్నికల ప్రచారం



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి


ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని పెగళ్లపాడు, ఇర్లపాడు, నన్నువారిపల్లి, అల్లంపాడు పంచాయతీలలో బుధవారం వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరులో 10యేళ్ల పాటు నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా వ్యవహరించిన ఆనం రామనారాయణరెడ్డి గతంలో ఎందుకు హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేయలేకపోయారని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తనతండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి మెట్ట నియోజకవర్గాలకు సాగునీటిని అందించే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని కోరారని, దాని ద్వారా ఉదయగిరి నియోజకవర్గానికి సాగునీరు అందుతుందన్నారు. తాను శాసన సభ్యునిగా గెలుపొందిన అనంతరం 6నెలల వ్యవధిలోనే భూసేకరణకు సంబంధించిన పనులను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ఓ కొలిక్కి తీసుకొచ్చామని, త్వరలోనే భూసేకరణకు సంబంధించి రైతులు కోరిన విధంగా నష్టపరిహారం చెల్లించి పనులు చేపట్టే విధంగా చూస్తామన్నారు. హైలెవల్ కెనాల్ పనులు పూర్తి చేయడంతో ఈ ప్రాంతం నస్యశ్యామలవుతుందన్నారు. వైసిపి ఎంపి, ఎంఎల్‌ఎ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడ్డి, పెగళ్లపాడు సర్పంచి చెవుల ప్రణవి, జిల్లా ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ యాదవ్, మైనారిటీసెల్ సెక్రటరీ షేక్ మౌలాలి, గంగినేని రవీంద్రబాబు, వైసిపి నాయకులు దుద్దుగుంట జయరామిరెడ్డి, చాగం శ్రీనివాసులు రెడ్డి, గువ్వల వెంగళరెడ్డి, బేరి రామ్మోహన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, రామకృష్ణారెడ్డి, జనార్ధన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే తీర ప్రాంతం అభివృద్ధి చెందిందని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. ఆయనతోపాటు మండలంలోని జువ్వలదిన్నె, కొత్త కడపలెం, పాత కడపలం, తూర్పుపట్ట పాలల్లో బుధవారం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రోడ్‌షోను నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సుకుమార్ రెడ్డి, సిఆర్‌పాలెం సర్పంచి గిరి, జువ్వలదిని సర్పంచ్ అంకమ్మ, మత్స్యకార నాయకుడు గోవింద్ స్వామి, ముంగమూరు ఉప సర్పంచ్ రాయి వినోద్ యాదవ్, గండూరి శ్రీను, పెద్దకాపులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం చేజర్ల మండలం, నాగులవెలటూరు గ్రామంలో వైసిపి ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటరీ అభ్యర్థి వేణుంభాక విజయసాయి రెడ్డి గెలుపును కాంక్షిస్తూ స్థానిక గ్రామనాయకులు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్‌పిటిసి పీర్ల పార్ధసారథి, వైస్‌ఎంపిపి వేలూరు తిరుపతినాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, దౌపాటి రవీందర్ నాయుడు, నోటి సుందరరామిరెడ్డి, పోలంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, తేళ్ల శేఖర్ రెడ్డి, అల్లంపాటి చిరంజీవి రెడ్డి, బుర్రా మస్తాన్ రెడ్డి, పూనూరు రామ మనోహర్ రెడ్డి, బోయిళ్ల మాలకొండా రెడ్డి, మాలపాటి పెంచల రెడ్డి, కర్న వెంకటేశ్వర్లు రెడ్డి, పలసాని ఈశ్వర్ రెడ్డి, ఉల్లిపాయల మురళి కృష్ణయాదవ్, ఉడతా రత్తయ్య, బోరిగర్ల రామచంద్రయ్య, జయరామయ్య, కొడతా కిషోర్, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-సీతారామపురం : వైసిపి ప్రభుత్వంలోనే రాష్ట్ర ప్రజలకు మంచి జరిగిందని గుర్తించి ప్రజలందరూ వైసిపికి ఓటు వేయాలని మేకపాటి నిహారిక రెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పి.సి.అల్లూరు రాజు ఆధ్వర్యంలో సీతారామపురం పంచాయతీ లోని తోట కాలనీ, రజక కాలనీ, బెస్త కాలనీలలో వైసిపి అభ్యర్థుల విజయం కోసం ఎంపిపి చింతంరెడ్డి పద్మావతితో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపిలు నేలటూరి సారమ్మ, బసిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి జాషువా, జెసిఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, కారంశెట్టి మహేష్, ఆది నారాయణ రావు, మద్దినేని శ్రీనివాసులు, వెంకటరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, పోరుమామిళ్ల కాశయ్య పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-సంగం : మండలంలోని జెండాదిబ్బ, అన్నారెడ్డి పాలెం, మక్తాపురం గ్రామాలలో మాజీ మంత్రి టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనం రామనారాయణ రెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో ఆనం రామనారాయణ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎంఎల్‌ఎగా, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆదరించాలని కోరారు. మాజీ ఎంఎల్‌ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి నాయకులు గిరి నాయుడు, ఎన్‌డిసిసిబి మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుం జయ్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ఆంజనేయులు రెడ్డి, శ్రీనివాసుల యాదవ్, టిడిపి నాయకులు నారాయణ నాయుడు, వేణు బాల, కుద్దూస్, జబ్బార్, విజయకృష్ణారెడ్డి, బండారు హరిరెడ్డి, మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శేఖరయ్య, కర్నాటి రవీంద్రా రెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, మంజూలా నాయుడు పాల్గొన్నారు.



సంగంలో ప్రచారంలో ఆనం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిల ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు అబ్బూరి రమేష్ నాయుడు పర్యవేక్షణలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ఎఎస్‌పేట మండల కేంద్రంలో బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గం ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్ పేట సర్పంచ్ షేక్ జిలాని భాషా, ఎంపిటిసిలు మునీర్, షేక్ అఫ్జల్, మాజీ కోఆప్షన్ షేక్ ఖాదర బాషా, మాజీ సర్పంచ్ షేక్ డాక్టర్ ఖాజమియా, నీలం గోవిందయ్య, సయ్యద్ మహబూబ్ బాషా, 1వ వార్డు సభ్యులు షేక్ మస్తాన్, ఉంగరాల కాలేషా, షేక్.యస్దాని భాషా, సయ్యద్ రఫీ, షేక్ నజీర్ అహ్మద్, మాజీ మండల అధ్యక్షుడు సయ్యద్ షఫీ, అస్మత్, షేక్ కలాం, షేక్.రెహమత్ నవాజ్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని శ్రీకొలను గ్రామంలో బుధవారం టిడిపి ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల తరపున ఆనం కైవల్యారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు నంది వివేకానంద రెడ్డి దేశం పార్టీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలతోనే పేదలకు సంక్షేమం అందుతుందని ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె ఆనం కైవల్య రెడ్డి అన్నారు. బుధవారం చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఆనం కైవల్యారెడ్డి గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలో పార్టీ విజయం కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులకు కృతజ్ఞతతో ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ ప్రచారంలో టిడిపి చేజర్ల మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, మండల ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.సిరాజుద్దీన్, నాయకులు గోనుగుంట.రాంబాబు, ఆర్యవైశ్య అధ్యక్షులు పువ్వాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కంటేపల్లి గ్రామం బీసీ కాలనీలో గడప గడపకు వెళ్లి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని గెలిపించాలని కట్టేపల్లి టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.కార్యక్రమంలో ఆస్తోటి నాగ రాజు, డబ్బుగుంట సుధాకర్, అట్ల మల్లి కార్జున్,ఆస్తోటి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంహిత రెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-కావలి.

28వ వార్డులో పోతు గంటి ఆలేఖ్యతో కావలి టిడిపి ,బిజెపి ,జనసేన,ఉమ్మడి అభ్యర్థికావ్య కృష్ణారెడ్డి గెలుపుకోసం ఇంటింటిప్రచారం నిర్వహించారు.కావలి లోని ప్రముఖ డాక్టర్లు రవికాంత్, రమేష్, ప్రవీణ్, మాధవ, పద్మజ , సుబ్బారావు. రవి బాబు,లను కలిసి ఒక్క సారి ఆలోచించి సైకిల్ గుర్తుపై అమూల్యా మైన ఓట్లు వేయాలని కోరారు.వార్డ్ లో ప్రజలతో మమేకమై న తర్వాత వార్డులోని ప్రజలు సంహిత రెడ్డి ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో పోతుగంటిఅలేఖ్య దంపతులు, వార్డ్ ఇన్‌ఛార్జ్ ఎన్ఎంకే నాయుడు, అచ్యుత శైలజ, అచ్యుత శ్రీకాంత్, గంగులు, బాబీ, శ్రీను పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అమలు...

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలతో పాటు చంద్రన్న బీమా అమలు చేస్తారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు. 13వ డివిజన్లో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణ, వి, పి, ఆర్,ర్ల ప్రతి ఆలోచన,నెల్లూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమేనన్నారు. ఎన్నికల ప్రచారంలో, పలువురు మహిళలు పలు సమస్యలను వివరించారు. ఎంపిగా వీ,పీ,ఆర్ ని, ఎమ్మెల్యేగా నారాయణని భారీ మెజా రిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థిం చారు.

పసుపులేటి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కావలి

ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ బుధవారం కావలి పట్టణం లోని 8వవార్డులో పర్యటిం చారు.ఈ సందర్భంగా స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.పార్టీ లకతీతంగా పసుపు లేటిని గెలిపించుకుం టామని వెల్లడించారు. అనంతరం సుగుణమ్మ మాట్లాడుతూ తమను రాజకీయంగా ఎదుర్కోలేక తమపై అనేక ఆరోపణలు దుష్ప్రచారాలను వైసివి, టిడిపి అభ్యర్థులు చేస్తున్నారని మండిపడ్డారు.

వైసిపి పాలనలో సామాజిక పాలన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సామాజిక పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యపడుతుందని రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు పేర్కొన్నారు. బుధవారం మండలం లోని అరవీడు, జంగాలపల్లి గ్రామాలలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ఎంపి విజయసాయి రెడ్డికి మద్దతుగా ఇంటి ంటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ఆత్మకూరు అభివృద్ధి ప్రదాత అయిన మేకపాటి విక్రమ్ రెడ్డిని నెల్లూరు ముద్దుబిడ్డ అయినా విజయసాయి రెడ్డిని అత్యధిక మెజార్టీసీతో గెలిపించు ోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కార్యక్రమ ంలో జనార్దన్ రెడ్డి, మహిళా నాయ కులు తోడేటి భాగమ్మ, అయేషా, చెస్మినా, గ్రామ వైసిపి నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో కోవూరు నియోజకవర్గం

ప్రజాశక్తి-కోవూరు

కాంట్రాక్టర్ల వద్ద నుంచి ప్రస ్న వసూలు చేసిన కోట్లాది రూపాయల లంచాల్లో నుంచి 5 శాతం ప్రజా ప్రయోజనాల కోసం వెచ్చిం చినా గ్రామాల్లో రోడ్లు, తాగునీరు లాంటి మౌలిక సమస్యలు పరిష్కారమై ఉండేవని కోవూరు ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కొడవలూరు మండలం, రామన్నపాళెం గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఆరు సార్లు గెలిచామని గొప్పలు చెప్పుకునే ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగానే కోవూరు నియోజక వర్గంలో చాలా గ్రామాలు సమస్యల మయంగా మారాయన్నారు. ఎవరైన చనిపోతే పూడ్చిపెట్టడానికి శ్మశాన



ప్రచారంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

వసతులు కూడా కల్పించలేని అసమర్ధ ఎమ్మెల్యే ఆరు సార్లు గెలిచి సాధించింది ఏమిటో ప్రజలకు సమాధానం చెప్పాల న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోని కొస్తేనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యమన్నారు. రాష్టంలో నిరుద్యోగ సమస్య సమూలంగా పరిష్కారం కావాలంటే పాలనా అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితేనే సాధ్యపడుతోం దన్నారు. వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్, రంజాన్ తోఫా, క్రిస్మస్, సంక్రాంతి కానుక లాంటి ఎన్నో జనరంజక పథకాలు టిడిపి అధి కారంలో కొచ్చాక తిరిగి కొనసాగిస్తా మన్నారు. తాను మాటల మనిషిని కాదని ఎమ్మెల్యేగా గెలిచాక నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాక ముందే ప్రజాసేవలో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా తనను కోవూరు ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఆరోపణలు మానుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్ ప్రాంతంలో వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తది తరులు పాల్గొని ప్రసంగించారు. ముందుగా పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి మాట్లాడుతూ విశాఖలో తాను భూములు ఆక్రమిం చానని అవాస్తవాలను స్థానిక టిడిపి



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

నేతల నుంచి మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు వరకు ఆరోణలు చేయడం సరికాదన్నారు. తాను ఏడుకొండల వెంకటేశ్వర స్వామి భక్తుడినని, ఆ దేవుడిపై ప్రమాణం చేసి చెబుతున్నా తనపై టిడిపి నాయకులు చేస్తున్నవన్నీ తప్పుడు ఆరోపణలు మాత్రమే అన్నారు. నేను ఒక్క సెంటు భూమి కూడా ఆక్రమించలేదన్నారు. వైసిపి టికెట్‌తో రూరల్ నియోజక వర్గంలో ఎన్నికల్లో పోటీ చేసి ఎంఎల్ఎగా గెలుపొంది అనంతరం టిడిపిలోకి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మారి నమ్మక ద్రోహం చేశారన్నారు. ఎంఎల్ఎగా గెలిచిన కోటంరెడ్డి ప్రజాసేవ మరిచి దందాలకు అలవాటు పడ్డారని, ప్రభుత్వ అధికారిణిపై దౌర్జన్యానికి పాల్పడితే అప్పట్లో సిఎం చట్టపరమైన చర్యలకు ఆదేశించారన్నారు. అటువంటి వ్యక్తి ఓట్లు వేసి గెలిపిస్తే రూరల్ నియోజకవర్గ ప్రజ లకు ప్రశాంతత కరువవుతుందన్నారు.

బ్యాంకుల ద్వారా పింఛన్లు చెల్లించొద్దు

ప్రజాశక్తి-కావలి

వద్ధాప్య పింఛన్ బ్యాంక్‌ల ద్వారా చెల్లించొద్దని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బుధవారం కావలిప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిం చారు. ఈసందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లి మాట్లాడుతూ ఈనెల వచ్చే నెల ప్రభుత్వ ఉన్నత అధికారులు వృద్ధాప్య, వికలాంగ పింఛన్ బ్యాంక్‌ల ద్వారా చెల్లించడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బ్యాంక్‌ల్లో గతంలో ఆర్థిక లావాదేవీలు జరగక పోవడం, బ్యాంక్‌లో మినిమమ్ బ్యాలెన్స్ లేక పోవడం, గతంలో ఏదైనా ప్రభుత్వం తరపున లోన్ తీసుకుంటే ఫింఛన్‌దారుల



నినాదాలు చేస్తున్న దృశ్యం

భార్య కాని భర్త కాని బ్యాంక్‌ల్లో డబ్బులు కట్ చేసుకుంటారని తెలిపారు. వృద్ధాప్య ఫించన్‌ను నిర్థాక్ష్యంగా బ్యాంక్‌లు జమ చేసుకుంటా యని తెలియజేశారు. కెవిసిఇవ్వలేదని, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు లింక్‌చేయలేదని బ్యాంక్ వారు ఫించన్ దారులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. ఈవిధంగా పేదవారు అయిన ఫించన్ దారులు పోయిన నెలలో 32మంది మరణిస్తే ప్రతి పక్షాలపై నెట్టారని తెలిపా రు.ఈ గందం ోగోళం కూడా ప్రతిపక్ష పార్టీలపై నెట్టారని తెలిపారు. ఈ పాపం ప్రతిపక్ష పార్టీలది అని ప్రభుత్వ ఉన్నతఉ ద్యోగస్తులు మాట్లాడుతున్నారని తెలి పారు. 46లక్షల మందిని బ్యాంక్‌ల్లో నానా విధాలుగా చిత్రహింసలు పెడు తున్నారని తెలిపారు. బ్యాంక్‌ల ద్వారా చెల్లించకుండా ప్రత్యక్షంగా సచివాలయ ఉద్యోగస్తుల ద్వారా వారి ఇంటికి వెళ్లి ఫించన్ ఇవ్వాలని తెలిపారు. వాతావ రణం 45 డిగ్రీల ఉష్ణోగ్రత ప్రజలను భయపెడు తుందన్నారు. కాబట్టి ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వారా కాకుండా ప్రత్యక్షంగా 1వ తేదీనఉద్యోగస్తుల ద్వారానే ఇవ్వాలని తెలియజేశారు. కార్యక్రమ ంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, గిరిజన నాయకుడు చౌటూరి వెంకట రత్నం, గట్టుపల్లి రమేష్, రవికుమార్, జెడ్డా వాసు, ముక్కు మోహన్‌రావు, పాల్గొన్నారు.

ప్రజాసేవకే వచ్చా..ఆదరించండి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని.. ప్రజాసేవకే వచ్చానని ఆదరిస్తే మరిన్ని సేవలు అందించి మీ కుటుంబ సభ్యునిగా నిలుస్తానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా 32వ డివిజన్ లోని ఎన్.ఎస్.సి. కాలనీ, ఎన్.బి.టి. కాలనీ, వెంగళరావు నగర్ ఏ బ్లాక్, వెంగళరావు నగర్ బి బ్లాక్, వెంగళరావు నగర్ తదితర ప్రాంతాలలో బుధవారం ఆయన విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు ప్రజల మధ్యనే ఉన్నానని ఏ సమస్య వచ్చినా నీ వెంటే ఉంటానన్నారు.

వైసీపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు.

వైసీపీ నేతలు టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-కావలి.

కావలి పట్టణం 29వ వార్డుకు చెందిన వైసీపీ ముఖ్య నేతలు బుధవారం వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. మారంరెడ్డి కిషోర్ రెడ్డి, వంటేరు చెన్నారెడ్డి, తదితరులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 29వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) వీరికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

వేసవికాలంలో వడదెబ్బ తగులకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో, డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం సహకారంతో మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. డిబిఎస్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టివి రావు ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు. డాక్టర్ రవికుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ వేసవిలో మంచినీటిని ఎక్కువగా సేవించాలని, కూల్ డ్రింక్స్ కు బదులుగా మజ్జిగ, తాజా పండ్లరసాలు మాత్రమే తాగాలన్నారు. అత్యవసరమైతేనే ఎండలో బయటకు గొడుగు, టోపీ లేదా తువ్వాలు ధరించి రావాలన్నారు.

సేవ చేసేందుకే వచ్చాం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

,వైసీపీ నాయకుల కల్లబొల్లి మాటలు వినే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె శరణి పేర్కొన్నారు. 9వ డివిజన్లో ఆమె బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి ఇచ్చిన హామీలను నెరవేర్చి సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుం దన్నారు. భవిష్యత్తు తరాల బాగు కోసం వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. నెల్లూరు సిటీ అభ్యర్థి నారాయణను, పార్లమెంటు అభ్యర్థిగా విపిఆర్‌ను గెలిపించాలని కోరారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

స్థానిక తుపాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సభ్యులు డాక్టర్ కె ఆనంద్ కుమార్, విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ఎన్.ప్రసాదరావు, అళహరి. రామక్రిష్ణ, ఎం. క్రిష్ణ కిశోర్ ల సహకారంతో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభించడం జరిగింది. స్పోకెన్ ఇంగ్లీష్ కోచింగ్ తీసుకుంటున్న 50 మంది పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కె ఆనంద్ కుమార్ అమ్మ కానూళ్ళ. రమాదేవి, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపల్ జి సుజాత, విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం. చంద్రశేఖర్, ప్రధానోపా ధ్యాయులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ గురువు మార్కస్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

కుళాయిలు చోరీ

ప్రజాశక్తి-మనుబోలు

మందుబాబుల ఆగడాలు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయి. మనుబోలు బాలుర హైస్కూల్లో బుధవారం ఉదయం తాగునీటి కుళాయిలు, మరుగుదొడ్ల ఉండే పైపులు స్టీల్ ప్లేట్లు ధ్వంసం చేసి దొంగతనానికి పాల్పడ్డారు. ఉదయం పూట వాచ్‌మెన్ లేని సమయంలో మందు బాబులు హైస్కూల్లోనికి ప్రవేశించి ధ్వంసం చేసి స్థానిక ఇనుప సామాను అంగడీలో అమ్మినట్లుగా సమాచారం. ఎన్నికల నిర్వహణలో భాగంగా దొంగతనం జరిగిన చోట్ల రెవెన్యూ అధికారులు కొత్త వాటిని అమర్చారు. ఈ మందుబాబులు ఆగడాలపై పోలీసులు నిఘా వేసి గట్టి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

19వార్డులోఎన్నికల కార్యాలయాన్ని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) బుధవారం ప్రారంభించారు. ఏగూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్రిష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్నిప్రారంభించారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు శ్రీ చైతన్య హైస్కూలు 10వ తరగతి విద్యార్థులకు కందుకూరు సిఐ, రూరల్ ఎస్ఐ మెమొంటోలు అందజేశారు. గత వారం ప్రకటించిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో స్టేట్ ఫోర్త్, కందుకూరు టౌన్ ఫస్ట్ సాధించిన వై.చరణ్ (596/600), స్కూలు సెకండ్ కె.వర్షిత (590/600), స్కూలు థర్డ్ షేక్ అఖిల (588/600), బి.నందిని (588/600), పి.వి.లాస్య (588/600) విద్యార్థులను సిఐ షేక్ నఫీస్ బాషా , రూరల్ ఎస్ఐ పి.నరేష్ యాదవ్ అభినందించారు. శ్రీ చైతన్య హైస్కూలు ప్రిన్సిపల్ బి.సురేష్, అకడమిక్ డీన్ జి.బ్రహ్మయ్య , 10వ తరగతి ఇన్చార్జి మోహన్ రావు ,శివయ్య ,10వ తరగతి టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

వలంటీర్ రాజీనామా

వలేటివారిపాలెం :మండలంలోని చుండి గ్రామంలో పని చేస్తున్న వలంటీర్ స్వచ్ఛం దంగా మంగళవారం రాజీ నామా చే శారు. తమ రాజీనామా పత్రాలను అందజేశారు.

నేడు' 'బుర్రా' ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని నేడు సాయంత్ర 4-00 గంటల నుంచి కందుకూరు నియో జకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రచారం చేస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షులు పరిటాల వీరాస్వామి తెలిపారు. సా యంత్రం 4-00గంటలకు నేకునాం పురం (అత్తంటివారిపాలెం)6-00గంటలకు నూక'వరం, 7-00గంటలకు పోకూరు,8-00 గంటలకు శాఖవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేస్తారన్నారు. జయప్రదం చేయాలని కోరారు.

వడదెబ్బకు వృద్ధుడు మృతి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు లోని కమ్మ పాలానికి చెందిన బేల్దారి మేస్త్రి చుండూరు శ్రీరాములు(60) వడ దెబ్బకి సొమ్మసిల్లి పడి పోయాడు. వైద్య ఆరోగ్య కేంద్రంలోచేర్పించి చికిత్స చేయిం చారు. ఆరోగ్యం విష మించడంతో బుధవారం ఉదయం మృతి చెందినట్లు వారి బంధువులు తెలిపారు.

ఇండియా బ్లాక్ అభ్యర్థులను ఆదరించండి

కాంగ్రెస్, సిపిఎం నాయకుల పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు :టిడిపి, వైసిపిలకు ఓట్లు వేస్తే దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపికి ఓట్లు వేసినట్లే అని, దీనిని ప్రజలు గుర్తించి, మత విద్వేషాలకు వ్యతి రేకంగా నిలుస్తున్న ఇండియా బ్లాక్ అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని కాంగ్రెస్, సిపిఎం నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకోని నగరంలో



సిపిఎం, కాంగ్రెస్ పార్టీలు మహత్తరమైన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి మాట్లాడుతూ మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఇండియా బ్లాక్ అభ్యర్థులు తప్పకుండా విజయం సాధించి తీరుతామన్న విధంగా సాగిందన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చే ముందు తమ పాలనలో అచ్చేదిన్ ఆయాగా.. మంచి రోజులు వస్తాయని, అభివృద్ధి చేసి చూపిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, సిపిఐ నగర కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి మాట్లాడారు. ఇండియా బ్లాక్ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు, సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, పార్లమెంట్ అభ్యర్థి కె.రాజు, రూరల్ నియోజకవర్గానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి హఫీజ్ ఉన్నారు.

పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తా..

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలో పరిశ్రామల స్థాపనకు కృషి చేస్తానని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ డివిజన్ మాగుంట లేఅవుట్ లో పార్టీ కార్య కర్తలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎంఎల్ఎ ఆభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, మేయర్ స్రవంతి, స్థానిక కార్పొరేటర్ మొయ్యిళ్ల గౌరి తదితరులు పాల్గొన్నారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటం సరైనది కాదని, ఓటు వేస్తేనే ప్రశ్నించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజా సేవలోనే ఆత్మ సంతప్తి ఉంటుందని, చనిపోయేంతవరకు ప్రజా సేవలోనే ఉంటానని చెప్పారు. 39వ డివిజన్ నుండి టిడిపి కార్యకర్తలు రాజేష్, చిన్న, అంకిరెడ్డి మస్తాన్, వినోద్, రత్నం, గోపి, శ్రీను, మీరయ్య, శశి, బాలాజీ తదితరులు ఆనం జయ కుమార్ రెడ్డి నేతత్వంలో విజయ సాయి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. జిల్లా వైసిపి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు. జిల్లా వైసిపి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఎం, అనుబంధ సంఘం సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో నగరంలో ఘనంగా 'మే' డే కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం నగరంలోని ప్రధాన కూడళ్ళ వల్ల సిఐటియు జెండాలను ఆవిష్కరించడంతోపాటు దక్షణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చల పల్లి సుందరయ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా కార్మికులు ఎర్రని జెండాను ఎగురవేస్తూ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మజ్జిగ చలివేంద్రలు ప్రారం భోత్సవం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



జెండా ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

ఐక్య ఉద్యమాలకు సిద్ధం కండి : సిఐటియు నగర కమిటీ

దేశంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా కార్మికుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు కార్మిక వర్గం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు నెల్లూరు నగర అధ్యక్ష, కార్యదర్శులు ఏ శ్రీనివాసులు, జి నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దీక్షా దినం మేడే సందర్భంగా నగరంలో వాడవాడల సిఐటియు జండాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

ముందుగా జలకన్య బొమ్మ, ఆత్మకూరు బస్టాండ్ ఆటో స్టాండ్, పడుగుపాడు గూడ్స్ షెడ్ హమాలి వర్కర్స్ యూనియన్, పప్పుల వీధి, పల్లిపాడు ఆటో స్టాండ్ సెంటర్లోని సిఐటియు పతాకాలను నగర కార్యదర్శి జినాగేశ్వరరావు, రాజేంద్రనగర్ లోని వెహికల్ షెడ్ వద్ద సీనియర్ నాయకులు పి చంద్రారెడ్డి, కోటమిట్టలో ఏ శ్రీనివాసులు, పూలే విగ్రహం వద్ద ఆటో స్టాండ్ వద్ద జిల్లా కార్యదర్శి కె అజయ్ కుమార్ సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకుల మూలం ప్రసాద్, అంకయ్య, వి.రవి ఆటో యూనియన్ పి.నాగూర్ శరత్, హమాలి వర్కర్స్ యూనియన్ ఎం సుధాకర్, సుబ్బారెడ్డి, రమేష్,వేణు, రత్నం, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కె పెంచల నరసయ్య, అశోక్, ఆర్ ఎం సునీల్ పాల్గొన్నారు. బాలాజీనగర్ 15వ డివిజన్ ప్రాంతంలో మేడే దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ హాజరై సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల ప్రాంతంలో ఎర్రజెండాను డాక్టర్ ఎస్. రవీంద్ర ఎగురవేశారు. అనంతరం అమరవీరులైనా పి.ఎస్. రామచంద్రారెడ్డి, జెఎస్, సి.ఆర్.ఆర్. చిత్రపటాలకు డాక్టర్లు ఎస్.రవీంద్ర., ఏ.కే., జీ.ఆర్.బీ., ఆర్.ఆర్., ఎం.వి.ఆర్., కే.ఎస్.ఎన్. పూలమాలలు వేసి నివాళి సమర్పించారు. సిబ్బంది కార్మిక వర్గ అంతర్జాతీయ గీతం, ఎర్రజెండా పాటలు ఆలపించారు. ప్రజాకళాకారుల డప్పుల మోత అందర్నీ అలరించింది.

రూరల్ నియోజకవర్గ పరిధిలో రామకోటయ్య సెంటర్‌లో, కొత్తూరు ప్రాంతంలోని ఆటో స్టాండ్ సెంటర్ వద్ద బి.నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో, విఆర్‌సి సెంటర్, ముత్తుకూరు బస్టాండ్ ప్రాంతంలో ఆటో యూనియన్ నాయకులు సుధాకర్ ఆధ్వర్యంలో,నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యదర్శి ఎస్‌కె హమీద్, ఎం.సుధాకర్, .దేవదాసు,ఎం.సుధాకర్ జెండాలను ఆవిష్కరించారు. బుజబుజనెల్లూరు, అయ్యప్పగుడి, పడారు పల్లి, సుందరయ్య కాలనీ ప్రాంతాల్లో జెండాలు ఆవిష్కరించారు..కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నరమాల సతీష్, సంధాని భాషా, కిన్నెర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూరల్లో.. పొట్టే పాలెం దేవరపాలెం ములుమూఢి, సౌత్ మోపూరు కొత్త వెల్లంటి పాత వెల్లంటి,దొంతాలి, మాదరాజ గూడూరు గ్రామాలలో జెండా ఆవిష్కరణలు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పొట్టే పాలెం లో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ ,ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, దేవరపాలెంలోఎగ్గోలు భాస్కరావ్, మావిళ్ల మనోజ్, గాజుల శివకుమార్, గడ్డం కోటేశ్వరరావు, ములుమూడి లో అట్లా అనిల్ ఎస్కే అమీర్ భాష, సౌత్ మోపూరులో బాలు ఆదిశేషయ్య, జానా లక్ష్మీ ప్రసాద్, అచ్చి అనంతయ్య కొత్త వెల్లంటిలో పూడిపర్తి జనార్ధన్, గంగాల వెంకటరమణయ్య, పాత వెల్లంటిలో పాదర్తి మస్తాన్, దొంతాలిలో శ్రీపతి వెంకయ్య శ్రీపతి నరసయ్య, మాదరాజ గూడూరులో మబ్బు పుల్లయ్య, మేడపల్లి పెంచలయ్య ఉన్నారు.



మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఉలవపాడులో : మండలంలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారని, పలుచోట్ల అరుణ పతాకాలను ఆవిష్కరించారని, సిఐటియు జిల్లా నాయకులు జివిబికుమార్ తెలిపారు. మండలంలోని కరేడు ర్యాంపు వద్ద పిటిపి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆ యూనియన్ జెండాను యూనియన్ కార్యదర్శి సవరం.శ్రీనువాసులు ఆవి ష్కరించారు. ఉలవపాడు మండల ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఆ యూనియన్ అధ్యక్షులు ఎస్.డి జహీర్ ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు జెండాను దాసరి సుబ్బారావు ఆవిష్కరణ చేశారు. కరేడు రామకష్ణాపురం గిరిజన కాలనీలో సిపిఎం జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకురాలు పొన్నం రామ లక్ష్మమ్మ ఆవిష్కరించారు. ఉలవపాడు బస్టాండ్ సెంటర్ లో సిపిఎం జెండాను పార్టీ మండల కార్యదర్శి జివిబీ కుమార్ ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీకుమార్ మాట్లాడుతూ మేడే విశిష్టతను వివరించారు. సిపిఎం నాయకులు ఎం లలిత కుమారి, పిటిపి యూనియన్ ఆఫీస్ బేరర్స్ గంజి శ్రీనివాసులు, చిలకా శ్రీనివాసులు, పఠాన్ మస్తాన్ బి,ఆర్. సుబ్బరామయ్య,యు. వెంకటసుబ్బయ్య ,కే మహేష్ తోపాటు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె సుల్తాన్, సుబ్బారావు, రియాజ్, ఇబ్రహీం ఖాదరవలి, భవన నిర్మాణ కార్మిక నాయకులు సుబ్బారావు ఉన్నారు.

వలేటివారిపాలెం : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిఐటియు,సిపిఎం ఆధ్వర్యంలో వలేట ివారిపాలెం మండల కేంద్రంలో అరుణ పతాకాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ ఆఫీస్ వద్ద సిఐటియూ జెండాను సిఐటియు మండల కోశాధికారి నేలకూరి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. పంచాయతీ ఆఫీస్ వద్ద సిఐటియు జెండాను సిఐటియు మండల కార్యదర్శి సాదు చెన్నకేశవులు ఆవిష్కరిం చారు. పంచాయతీ ఆఫీస్ వద్ద సిపిఎం అరుణ పతాకాన్ని సిపిఎం మండల శాఖా కార్యదర్శి మాదాల రమణయ్య ఆవిష్కరించారు. సిపిఎం వలేటివారిపాలెం మండల బాధ్యులు జివిబి కుమార్ మాట్లాడారు సిఐటియు నాయకులు బక్క మంతుల మురళి, పర్రె. శివ, ప్రజా సంఘాల నాయ కులు మిట్ట నొసల. సుభాను,మన్నం. రమేష్, దాసరి తిరుమలరావు, సిహెచ్ బాల కోటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సాదు రామాంజయ్య, రమేష్ పాల్గొన్నారు.

లింగసముద్రం : మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో లింగసముద్రం కోటయ్య సమాధి దగ్గర బుధవారం సిఐటియు జెండాని సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంక టేశ్వర్లు ఆవిష్కరించి మాట్లాడారు. లింగస ముద్రం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చింత సుధాకర్, అక్కయ్య, ఎస్.కె హజరత్, శ్రీనివాసులు, అంగన్వాడి యూనియన్ నాయకులు సిహెచ్ రమాదేవి సిహెచ్ ప్రభావతి, కష్ణకుమారి, కుమారి మధులత, సిఐటియు నాయకులు సురేష్ సిపిఎం నాయకులు సిహెచ్ కొండలరావు రైతు సంఘం నాయకులు ఉన్నారు.



ఉలవపాడులో..



లింగసముద్రంలో..



వివి పాలెంలో..